# Immediate Response and Resolution to Complaints is Essential

Rachakonda Police Commissioner Sudheer Babu




Hyderabad:On Wednesday, Rachakonda Commissioner Sudheer Babu conducted a Crime Review Meeting at the Rachakonda Police Commissionerate, Neredmet. The meeting included DCPs, Additional DCPs, ACPs, and CIs from Malkajgiri, LB Nagar, Maheshwaram, and Yadadri-Bhuvanagiri zones.The Commissioner reviewed key issues related to law and order, and crime investigation, focusing on performance and progress. He emphasized the need to resolve all pending Under Investigation (UI) cases quickly and held a comprehensive review on crime prevention strategies. He directed officials to ensure investigations are thorough and lead to appropriate punishments for criminals.He also stressed that verticals within police stations should function effectively and be monitored daily. He advised daily reviews of Blue Colts and Dial 100 responses. He elaborated in a structured manner on how to identify the real accused in cases and counter-cases, how to approach such investigations, and how to deliver justice to victims.In light of the upcoming Bakrid festival, he instructed the setup of intensive patrolling and strong security measures at check-posts.The meeting was attended by Malkajgiri DCP P.V. Padmaja, LB Nagar DCP Praveen Kumar, Bhongir DCP Aksansh Yadav, Maheshwaram DCP Sunitha Reddy, SB DCP G. Narasimha Reddy, Crime DCP Aravind Babu, Cyber Crime DCP Nagalakshmi, Admin DCP Indira, as well as Additional DCPs and ACPs.

తెలుగుప్రభ

# నేర దర్యాప్తులో విచారణ అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలి

## తక్షణమే స్పందించి పరిష్కరించాలి

## సీపీ సుధీర్ బాబు



సికింద్రాబాద్, మే 28 (తెలుగుప్రభ) : పోలీస్టేషన్‌లో ఉన్న వర్టికల్స్ పనితీరు సక్రమంగా ఉండాలని వాటిని ప్రతిరోజు పర్యవేక్షిస్తూ ఉండాలని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు పేర్కొన్నారు. రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు బుధవారం నేరెడ్‌మెట్‌లోని రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో మల్కాజిగిరి, ఎల్బీనగర్, మహేశ్వరం, యాదాద్రిభువనగిరి జోన్ డీసీపీలు, అడిషనల్ డీసీపీలు, ఏసిపిలు, సీఐలతో క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. శాంతిభద్రతలు, నేర దర్యాప్తులకు సంబంధించిన కీలక అంశాలపై పనితీరు, పురోగతి, పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించడం, నేర నివారణ వ్యూహాలపై సమగ్రమైన సమీక్ష సమావేశం నిర్వహించినారు. కేసులు, కౌంటర్ కేసుల్లో అసలు నిందితులను ఎలా గుర్తించాలి? అట్టి కేసుల విచారణను ఎలా చేపట్టాలి, బాధితులకు ఎలా న్యాయం చేయాలి అనే విషయాలను చాలా నిర్మాణాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసుల దర్యాప్తు సమగ్రంగా జరిగే విధంగా, నేరస్తులకు శిక్షలు పడే విధంగా దర్యాప్తు చేయాలని సూచించారు. బ్లూ కోల్ట్, డయల్ 100 మీద ప్రతిరోజు రివ్యూ చేసుకోవాలని ఆదేశించారు. రాబోయే బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకుని పెట్రోలింగ్, చెక్‌పోస్టుల వద్ద భారీ బందోబస్త్ ఏర్పాటుచేయాలని సూచించారు. కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ పివి పద్మజా, ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, భువనగిరి డీసీపీ అక్షన్ష్ యాదవ్, మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి, డీసీపీ ఎస్బి జి నర్సింహారెడ్డి, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, డీసీపీ అడ్మిన్ ఇందిరా, అడిషనల్ డీసీపీలు, ఏసీపీలు పాల్గొన్నారు.

మనం

గురువారం | 29 | మే | 2025

# ఫిర్యాదులకు తక్షణమే స్పందించి పరిష్కరించాలి

## సీపీ సుధీర్ బాబు ఐపీఎస్



మనం న్యూస్. 28 .మే. మల్కాజిగిరి: 'నేర దర్యాప్తులో విచారణ అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలి పెండింగ్లో ఉన్న మొత్తంఐ కేసులను పరిష్కరించాలి వర్టికల్స్, డయల్ 100 వాటిపై ప్రత్యేక రివ్యూ నిర్వహించాలి. బక్రీద్ పండుగ సందర్భంగా భారీ బందోబస్తు రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ గారు ఈరోజు రాచకొండ పోలీస్ కమిషనరేట్ నేరద్మేట్ లో మల్కాజిగిరి, ఎల్బీనగర్, మహేశ్వరం, యాదాద్రి భోనగిరి జోన్ ల డీసీపీలు, అడిషనల్ డీసీపీలు, ఎసిపిలు, సీఐలతో క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు.

శాంతిభద్రతలు, నేర దర్యాప్తులకు సంబంధించిన కీలక అంశాలపై పనితీరు మరియు పురోగతిపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్లో ఉన్న మొత్తంఐ కేసులను త్వరితగతిన పరిష్కరించడం, నేర నివారణ వ్యూహాలపై సమగ్రమైన సమీక్ష సమావేశం నిర్వహించినారు. దర్యాప్తు సమగ్రవంతంగా జరిగే విధంగా, నేరస్తులకు శిక్షలు పడే విధంగా దర్యాప్తు చేయాలని సూచించారు. పోలీస్టేషన్లలో ఉన్న వర్టికల్స్ పనితీరు సక్రమంగా ఉండాలని వాటిని ప్రతిరోజు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను సూచించారు. బ్లూ కోల్డ్, డయల్ 100 మీద ప్రతిరోజు రివ్యూ చేసుకోవాలని సూచించారు.



కేసులు మరియు కౌంటర్ కేసులలో అసలు నిందితులను ఎలా గుర్తించాలి? అట్టి కేసుల విచారణను ఎలా చేపట్టాలి మరియు బాధితులకు ఎలా న్యాయం చేయాలి అనే విషయాలను చాలా నిర్మాణాత్మకంగా వివరించారు. రాబోయే బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకుని పెట్రోలింగ్, చెక్-పోస్టుల వద్ద భారీ బందోబస్త్ ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిసిపి పివి పద్మజా ఐపీఎస్, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్ ఐపీఎస్, భువనగిరి డిసిపి అక్షన్ష్ యాదవ్ ఐపిఎస్, డీసీపీ మహేశ్వరం సునీతా రెడ్డి, డిసిపి ఎస్బి జి నర్సింహారెడ్డి, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, డీసీపీ అడ్మిన్ ఇందిరా, అడిషనల్ డీసీపీ లు, ఎసిపిలు తదితరులు పాల్గొన్నారు.

మనం
https://www.manamepaper.com/clip/81380
Hyderabad (29-5-2025)